కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం


నెల్లికుదురు: ప్రజలకు అభివాదం చేస్తున్న మురళీనాయక్


నెల్లికుదురు: పార్టీలోకి ఆహ్వానిస్తున్న మురళీనాయక్

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్

నెల్లికుదురు: కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అయిన మానుకోట గడ్డపై ప్రజల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్, సీపీఐ జిల్లా నాయకుడు విజయ్‌సారథి, అజయ్ సారథి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని వావిలాల, శ్రీ రాజ్య తండా, బోటిమీది తండా, ఆలేరు, హేమ్లా తండా, నర్సింహులగూడెం, కాస్యతండా, శ్రీరామగిరి, మునిగలవీడు గ్రామాలల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు భూ కబ్జాలపై ఉన్న శ్రద్ధ నియోజవర్గ అభివృద్ధిపై లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణ అమరవీరుల సాక్షిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా అందించే బాధ్యత మీదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత నాదే అని మురళీనాయక్ అన్నారు. అనంతరం పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి, సత్యపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి

మహబూబాబాద్ రూరల్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ భూక్య ఉమా కోరారు. భూక్య మురళీనాయక్‌ను గెలిపించాలని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని 15, 16, 30 వార్డుల్లో ఉమా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, మాజీ జెడ్పీటీసీ జిన్నారెడ్డి పద్మజ, లకావత్ పద్మ పాల్గొన్నారు.

కేసీఆర్ సర్కారును గద్దెదించాలి

మహబూబాబాద్ రూరల్: అవినీతి అక్రమాలకు నిలయంగా మారిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించాలని మాజీ ఎమ్మెల్సీ సపావట్ రాములునాయక్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయడానికి సీఎం కేసీఆర్ కుటిల యత్నాలు చేస్తున్నారన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మురళీనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, భూక్య మంగ్యానాయక్, ఎండి.ఖలీల్, సురేష్, దళసింగ్ పాల్గొన్నారు.


మహబూబాబాద్ అర్బన్: ప్రచారం చేస్తున్న ఉమా

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ రాష్ట్రం, మానుకోట జిల్లా అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మున్సిపల్ మాజీ చైర్మన్ ఉమా అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని జామండ్లపల్లిలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మురళీనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జిన్నారెడ్డి పద్మజ, నాయకులు అంజయ్య, రవీంద్ర చారి, లకావత్ పద్మ భాయి, గందు కార్తీక్, లింగస్వామి, నరసయ్య పాల్గొన్నారు.

మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలి

● మంత్రి సత్యవతిరాథోడ్

కేసముద్రం: రైతు చల్లగా ఉండాలంటే మూడోసారి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం మండలంలోని సబ్‌స్టేషన్‌తండాజీపీ, ధన్నసరి, రేకులతండా, పెద్ద మోరితండాజీపీ, సప్పిడిగుట్టతండాజీపీ, కేసముద్రంస్టేషన్, అమీనాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒకవైపు ప్రజల అందుబాటులో లేకుండా, వైద్యం పేరిట నాడి పట్టుకుని డబ్బులు సంపాదించిన మురళీనాయక్‌ను గెలిపించుకుందామా, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవచేసే బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌ను గెలిపించుకుందామా అని మంత్రి అన్నారు. అనంతరం శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మితే, ఐదేళ్లపాటు గోసపడాల్సి వస్తుందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. ప్రజలు గమనించి మరోసారి బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లేసి గెలిపించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్‌ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఆదరించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శంకర్‌నాయక్ కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, బీఆర్‌ఎస్ పార్టీ నేత నీలం దుర్గేష్, కేసముద్రం సొసైటీ చైర్మన్ దికొండ వెంకన్న, మాజీ ఎమ్మెల్సీ గందు సావిత్రమ్మ, గుంజపాడుగు కొమ్మన్న, మండల అధ్యక్షుడు ఎండి.నజీర్‌అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్, జాటోత్ హరీశ్‌నాయక్, ధన్నసరి సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణిరవీందర్‌రెడ్డి, అమీనాపురం సర్పంచ్ పురం రాజమణిరమేష్ తదితరులు పాల్గొన్నారు.


కేసముద్రం: మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్, పక్కన శంకర్‌నాయక్


అభివాదం చేస్తున్న మంత్రి, శంకర్‌నాయక్

సంక్షిప్త సమాచారం

మద్యం స్వాధీనం

డోర్నకల్: మండలంలోని చిలుకొయ్యలపాడు గ్రామంలో సోమవారం ఎస్సై ఝాన్సీ ఆధ్వర్యంలో గ్రామంలోని ఊడ్గుల నాగరాజుకు చెందిన బెల్టు దుకాణంలో దాడులు నిర్వహించి రూ.4,500 విలువైన మద్యం సీసాలను స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేశారు.

దంతాలపల్లి: మండల కేంద్రంలో వేములపల్లి గ్రామంలో రూ.6వేల విలువ గల మద్యం స్వాధీనం చేసుకొని బెల్ట్‌షాపు నిర్వాహకురాలు ఉప్పలమ్మపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు సోమవారం తెలిపాడు.

సిబ్బంది వేతనాలు చెల్లించాలి

మహబూబాబాద్: జిల్లాలోని మోడల్ స్కూల్స్‌లో పని చేస్తున్న కేర్ టెకర్స్, కుక్, అసిస్టెంట్ కుక్, వాచ్‌మెన్‌ల జీతాలను వెంటనే విడుదల చేయాలని కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో పాఠశాలలో పని చేసే సిబ్బంది సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వసంత, రాజ్యలక్ష్మి, కళావతి, వెంకటమ్మ, విజయ పాల్గొన్నారు.

సామర్థ్యాలను పెంపొందించాలి

గూడూరు: ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులలో విద్యాసక్తి సామర్థ్యాలను పెంపొందించే విధంగా బోధన చేయాలని ఏఎం ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పీజీహెచ్‌ఎం సుజాత అధ్యక్షతన జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన సందర్శించారు.

రెడ్యాపై అసత్య ఆరోపణలు

చిన్నగూడూరు: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యాపై ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ కార్యకర్తలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని నాయకుడు భర్తాపురం కొమిరెల్లి సోమవారం ఆరోపంచాడు. మల్లేశం, గంగరాజు, అంబరీష ఉన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీలను ప్రశ్నించండి

మహబూబాబాద్ అర్బన్: భారత రాజ్యాంగం ఈ దేశ విద్యార్థులకు ఇచ్చిన విద్యా హక్కును కాలరాస్తూ విద్యా విధానాన్ని ధ్వంసం చేస్తున్న బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులను ప్రశ్నించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ ఉదయ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఉదయ్, జావేద్, సంతోష్, గౌతమ్, నాభి నితిన్ అఖిల్ భరత్ గణేష్ సిద్ధార్థ పాల్గొన్నారు.

'ఏకలవ్య' విద్యార్థుల ప్రతిభ


విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీఈటీ

బయ్యారం: హైదరాబాద్‌లో ఈ నెల 17,18,19 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో మండలంలోని నామాలపాడు ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. పాఠశాలలో తొమ్మిది, పదోతరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థినులు సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.రవిబాబు తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ గీత, పీఈటీ విజయనిర్మల సోమవారం అభినందించారు.

మంత్రి వాహనం తనిఖీ


వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

తొర్రూరు: ఎన్నికల తనిఖీల్లో భాగంగా మంత్రి సత్యవతిరాథోడ్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. పార్టీ ప్రచారంలో భాగంగా మంత్రి మహబూబాబాద్‌కు వెళ్తుండగా సోమవారం తొర్రూరు శివారులోని చెక్‌పోస్టులో పోలీసులు ఆమె వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. పోలీసులకు మంత్రి సత్యవతి సహకరించి తనిఖీ చేసేంతవరకు అక్కడే వేచి ఉన్నారు.

నన్ను ఓడించేందుకు కుట్రలు


కురవి: బలపాలలో ప్రచారంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్


మరిపెడ రూరల్: గుండెపుడిలో ప్రచారం చేస్తున్న ఎంపీ కవిత

● డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్

కురవి: ఈ ఎన్నికల్లో కొంత మంది పెద్ద నాయకులు తనను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం రాత్రి మండలంలోని బలపాల, లింగ్యాతండా గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 92వేల లంబాడీల ఓట్లు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి స్థానిక అభ్యర్థి దొరకలేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రచారంలో జెడ్పీటీసీ వెంకటర్‌రెడ్డి, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, ఈ ఎన్నికల్లో ప్రజలు తనకే ఓటు వేస్తారని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పేర్కొన్నారు. డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల, లింబ్యాతండా, హూన్యాతండా, పాతదుబ్బతండా, కొత్తదుబ్బతండా, కస్నాతండా, చాప్లాతండా, ఫకరాతండాలో సోమవారం రెడ్యానాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సారెస్పీ కాల్వ ద్వారా భూములకు పూర్తిస్థాయిలో సాగు నీరందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ, ఎంపీపీ బాలునాయక్, జెడ్పీటీసీ సభ్యురాలు కమలారామనాథం, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, సర్పంచులు దేవిశంకర్‌నాయక్, బాలాజీ, సమ్మిరెడ్డి, లెనిన్‌కుమార్, జామ్రి, రాంబాయిమంగీలాల్ పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యం

దంతాలపల్లి/మరిపెడ రూరల్: రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ మాలోతు కవిత అన్నారు. మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో సోమవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డితో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మరిపెడలో సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, నాయకులు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంలాల్, సర్పంచ్ నూకల కిషన్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు. నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం


ఎస్ఎస్ తాడ్వాయి: నాగజ్యోతికి స్వాగతం పలుకుతున్న మహిళలు


కన్నాయిగూడెం: ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

● బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

ఎస్ఎస్ తాడ్వాయి: బీఆర్‌ఎస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని కాల్వపల్లి, కొంపర్తి, కామారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత జెడ్పీటీసీ ఎన్నికల్లో ఆదరించి గెలిపించారని, ప్రజల ఆశీస్సులే ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టాయ్యని, ఆదరించి గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తాన్నారు. ఈ సందర్భంగా కామారంలో పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, జాతర మాజీ చైర్మన్లు కొర్నెబెల్లి శివయ్య, రేగ నర్సయ్య, నాయకులు పులసం పురుషోత్తం, దిండి మోహన్‌రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, కొర్నెబెల్లి శేషగిరి, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: అభివృద్ధిని చూసి ఓటువేయాలని సర్పంచ్ కావిరి పద్మ అన్నారు. మండలంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు సునార్కని సుధాకర్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటువేయాలని మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్ ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కావిరి చిన్నకృష్ణ, వెంకటయ్య, జనగం సమ్మయ్య, మల్లయ్య, సత్యం పాల్గొన్నారు.

పని చేసే ప్రభుత్వానికి పట్టం కడదాం..

గోవిందరావుపేట: పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని బీఆర్‌ఎస్ జిల్లా విద్యార్థి విభాగం నాయకులు అన్నారు. సోమవారం గోవిందరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఉద్యమకారుల సంఘం నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేస్తే వృథా అవుతుందని, రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బడే నాగజ్యోతికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు విష్ణువర్ధన్, రాజు, నరేందర్, ఉద్యమకారుల సంఘం గోవిందరావుపేట మండల నాయకులు నామార మురళీ, సురేష్, చందులాల్ పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడాలి


గంగారం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క


గంగారం: సీతక్కకు స్వాగతం పలుకుతున్న మహిళలు

● ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క

గంగారం: అవినీతితో కూరుకపోయిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఆకాంక్షను ఆనాడు ప్రజల బలిదానాలకు చలించిన కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ అందించారని, అందించిన తెలంగాణలో ఒక కుటుంబానికి సంబంధించిన వాళ్లకే లబ్ధి జరిగిందన్నారు. తెలంగాణలో కుటుంబపాలన పోయి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అందరించాలన్నారు. అనంతరం నేతకానిలు, ఆదివాసీలతో సమానంగా హక్కులు కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే సీతక్కకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, వజ్జ సారయ్య, ఎంపీపీ సరోజన జగ్గారావు, విజయ రూప్‌సింగ్, కార్యకర్తలు మొగిలి, పురుషోత్తం, సారంగపాణి, సర్పంచ్‌లు వెంకటలక్ష్మీ, సాంబయ్య, సమ్మయ్య, సారక్క పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు మండల అధ్యక్షుడు అప్సర్‌పాషా ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం, ముప్పనపల్లి గ్రామాల్లో ర్యాలీ తీశారు. ప్రచారంలో భాగంగా చేయి గుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేస్తూ సీతక్కను గెలిపించాలని కోరారు. మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు, జెడ్పీటీసీ కరన్‌చందుగాంధీ, రాజబాబు, సునార్కని శ్రీరాములు, సురేందర్, సుమన్ పాల్గొన్నారు.

రేపు ఓటరు చైతన్య సదస్సు

తొర్రూరు: తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ సమాఖ్య, జాగో తెలంగాణ, భారత్ బచావో సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 22న (బుధవారం) తొర్రూరులో తెలంగాణ ఓటరు చైతన్య సదస్సు నిర్వహించనున్నట్లు పీపుల్స్ జేఏసీ ఆర్గనైజింగ్ కన్వీనర్ కరుణాకర్ దేశాయి తెలిపారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్, జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ సమాఖ్య చైర్మన్ నిరూప్, పాశం యాదగిరి తదితరులు పాల్గొననున్నారని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఎస్కే.మహముద్‌పాషా సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలెపాక నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు క్షెం శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం ఖాయం

డోర్నకల్: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ఖాయమని డోర్నకల్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాంచంద్రునాయక్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాంచంద్రునాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

కొత్తగూడ: మండలంలోని మారుమూల గ్రామాలు కోనాపూర్, సాదిరెడ్డిపల్లి, పొగుళ్లపల్లిలో సోమవారం పోలీసులు మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా గూడూరు సీఐ ఫణిధర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నికల్లో స్వతంత్రంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నగేష్, దిలీప్, జవాన్లు పాల్గొన్నారు.

ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలి

పెద్దవంగర: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సీఐ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని అవుతాపురం, పోచంపల్లి గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలు ఎన్నికల కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్సై కుమారస్వామి, హెడ్‌కానిస్టేబుల్ బాలాజీ, సురేష్, హీర్యానాయక్, లావణ్య, అనిత పాల్గొన్నారు.

నెల్లికుదురు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై క్రాంతికిరణ్ యువకులకు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్, డాక్టర్ అశోక్, ఏఎస్సై యాకయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతీ ఒక్కరు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నడుచుకోవాలని టౌన్ సీఐ వై.సతీష్ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో టౌన్ ఎస్సైలు విజయరాంకుమార్, తాహెర్ బాబా, దీపికరెడ్డి, ట్రాఫిక్ ఎస్సై శ్యాంసుందర్ పాల్గొన్నారు.

మానుకోటలో ప్రభుత్వ భూములు మాయం

● బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్‌నాయక్

మహబూబాబాద్ అర్బన్: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మానుకోటలో ప్రభుత్వ భూములు, కుంటలు, చెరువులు శిఖం భూములు రోజురోజుకు మాయమవుతున్నాయని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రామచంద్రపురం కాలనీ, సిగ్నల్ కాలనీలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 63 రోజుల్లో 1400 కిలోమీటర్ల పాదయాత్రతో 65వేల ఇళ్లు గడపగడప తిరిగి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నామన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మెడికల్ కళాశాల పేరు మీద గిరిజన భూములు లాక్కున్నాడని, న్యాయం అడిగిన మహిళలను జైల్‌కు పంపిన ఘనత ఆయనదే అన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మానుకోటకు పలు ఫ్యాక్టరీలు తీసుకువచ్చి ఉపాధి కల్పిస్తామని, విద్య, వైద్యపరంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలో మానుకోటకు ప్రధాన మంత్రి మోదీ రానున్నారని తెలిపారు. అనంతరం పలువురు హుస్సేన్‌నాయక్ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ శ్యామ్‌సుందర్ శర్మ, నాయకులు రాము, పద్మ, శశివర్ధన్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, సిరికొండ సంపత్, పల్లె సంపత్, మధన్ లాల్, లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న హుస్సేన్ నాయక్

బీజేపీకి మద్దతు

నెహ్రూసెంటర్: నియోజకవర్గంలో బీజేపీ గెలుపు కోసం ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌కుమార్ మాదిగ సోమవారం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, ప్రవీణ్, రజియాబేగం, రేణుక, సాంబయ్య పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీల్లో మెరిసిన విద్యార్థులు

మహబూబాబాద్ అర్బన్: కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో ఇటీవల జరిగిన సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ పోటీల్లో మానుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ రాజు, పీడీ శశికాంత్ సోమవారం తెలిపారు. ఈనెల 13నుంచి 17వరకు జరిగిన పోటీల్లో తరుణ్, సందీప్, సాయితేజ, కన్నారావు కాకతీయ యూ నివర్సిటీ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించారన్నారు. విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.


ఎంపికైన విద్యార్థులు